జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం... ప్రజల కోసం
సిద్దిపేట
ఆదివారం | 12 | ఏప్రిల్ | 2026 | పేజీలు : 8





## గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



8 లో





# పర్యాటక క్షేత్రంగా పుల్లూరు బండ

మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్ధిపేట రూరల్ , ఏప్రిల్ 11 , (ప్రజాజ్యోతి): పుల్లూరు బండను భవిష్యత్తులో గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సంకల్పం వ్యక్తం చేశారు.సిద్దిపేట సమీపంలోని పుల్లూరు బండలో ఉన్న శ్రీ శివాలయంలో ఆంజనేయ స్వామి ,నవగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు హాజరై

## సురక్ష నేత్ర

ప్రజా భద్రత బలోపేతానికే

సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి



2 లో

## అమ్మ అనుగ్రహంతో సుభిక్షంగా ఉండాలి

వెల్కటూర్ చుట్టూ అద్భుతమైన రోడ్లు

గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి

పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు



2 లో

## ప్లాట్లు కేటాయించి పనులు ప్రారంభించాలి

వంటి వాడు మార్కెట్ యార్డ్ పనులను అడ్డుకున్న రైతులు



8 లో

# అమ్మ అనుగ్రహం తో సుభిక్షంగా ఉండాలి

## వెల్కటూర్ చుట్టూ అద్భుతమైన రోడ్లు

### గ్రామం అన్ని విధాలుగా అభివృద్ధి

### పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో

### మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేటఅర్బన్,ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): పెద్దమ్మ తల్లి అనుగ్రహంతో





ప్రజలంతా సుభిక్షంగా ఉండి అంతా మంచే జరగాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు. శనివారం సిద్దిపేట అర్బన్ మండలం వెల్కటూర్ గ్రామం లో జరిగిన పెద్దమ్మ దేవాలయ ఉత్సవాల్లో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెల్కటూర్ గ్రామాన్ని అన్నివిధాలుగా అభివృద్ధి చేసామని, గ్రామానికి ఇరువైపుల డబుల్ రోడ్లు వేసుకున్నామని అన్నారు.పెద్దమ్మ తల్లి అనుగ్రహం తో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. పెద్దమ్మ దేవాలయానికి నావంతు సహకారం అందించానని గుర్తు చేసారు. భవిష్యత్ లో గ్రామాన్ని మరింత అభివృద్ధి చేసుకోవడానికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు పూల బాలకృష్ణ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ అల్లం ఎల్లం, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యాటక క్షేత్రంగా పుల్లూరు బండ

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

మొదటి పేజీ తరువాయి..

స్వామివార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆరడుగుల ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠలో పాల్గొని భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పుల్లూరు బండను భవిష్యత్తులో గొప్ప ఆధ్యాత్మిక, పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలని సంకల్పం వ్యక్తం చేశారు. ఒకప్పుడు కనీస వసతులు కూడా లేని ఈ ప్రాంతం, స్వామి వారి ఆశీస్సులు మరియు దాతల సహకారంతో నేడు రోడ్లు, విద్యుత్, నీటి సౌకర్యాలు, ఫంక్షన్ హాళ్ల వంటి అభివృద్ధిని సాధించిందన్నారు. గుండాన్ని పునరుద్ధరించడం ద్వారా ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణను తీసుకొచ్చామన్నారు.గతంలో తిరుమల తిరుపతి దేవస్థానం నుండి 35 లక్షల నిధులు తీసుకువచ్చి అభివృద్ధి పనులు ప్రారంభించామని, అనంతరం దేవాదాయ శాఖ, ఎస్డీఎఫ్, ఆర్డబ్ల్యూఎస్, పంచాయతీరాజ్ శాఖల సహకారంతో కోట్లాది రూపాయల నిధులు సమకూర్చి పుల్లూరు బండను అభివృద్ధి చేశామని తెలిపారు. సుడా ద్వారా అందమైన పార్కును కూడా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రంగనాయక సాగర్, రంగనాయక స్వామి గుట్టలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేసిన విధంగానే పుల్లూరు బండను కూడా మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. హనుమాన్ దీక్షల్లో ఉన్న భక్తులకు భిక్షా, వసతి ఏర్పాటు చేయడం అభినందనీయం అని, భవిష్యత్తులో నిత్య అన్నదాన కార్యక్రమం, గోశాల నిర్మాణం చేపట్టాలని సూచించారు .కాళేశ్వరం జలాల రాకతో ఈ ప్రాంతం సస్యశ్యామలంగా మారిందని, పచ్చటి పొలాల మధ్య పుల్లూరు బండకు డబుల్ రోడ్డు ఏర్పాటుతో అందం మరింత పెరిగిందన్నారు. గుట్ట చుట్టూ గిరి ప్రదక్షిణ మార్గాన్ని అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉన్నాయని వెల్లడించారు.సిద్దిపేట పట్టణం చుట్టూ ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ల నిర్మాణంతో అభివృద్ధి మరింత వేగవంతమవుతుందని తెలిపారు. దాదాపు 32 కిలోమీటర్ల మేర డబుల్ లైన్ రింగ్ రోడ్ ఏర్పాటు చేసినట్లు, ఈ రీజినల్ రింగ్ రోడ్ పుల్లూరు బండ సమీపంగా వెళ్లడం వల్ల ఈ ప్రాంతానికి మరింత ప్రాధాన్యత పెరిగిందన్నారు.ఈ కార్యక్రమములో ఆలయ వంశ అర్చకులు రంగాచారి, రాము సర్పంచ్ లత వెంకట్ పాల్గొన్నారు.

## వికలాంగుల పెన్షన్ పెంచాలి

### ఏప్రిల్ 13 న కలెక్టరేట్ ఎదుట ధర్నా

### ఎన్.పి.ఆర్.డి. జిల్లా అధ్యక్షుడు ఎండీ సాజిద్




దుబ్బాక, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): అసెంబ్లీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వికలాంగులకు నూతన పింఛన్లు పెంచి ఇవ్వాలని ఎన్.పి. ఆర్.డి. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు ఎండీ సాజిద్ అన్నారు. దుబ్బాక మండలంలో వికలాంగుల హక్కుల జాతీయ వేదిక సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి నిధుల కేటాయింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్లక్ష్యం ప్రదర్శించిందని, ఆర్థిక మంత్రి ప్రవేశపెట్టిన 3,24,234 కోట్ల బడ్జెట్లో వికలాంగుల సంక్షేమానికి 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 5 శాతం నిధులు కేటాయించాలి కానీ 2026-27 బడ్జెట్లో నిధుల కేటాయింపులో ఎలాంటి పురోగతి లేదని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో చేయూత పెన్షన్స్ పెంచుతామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం 2025-26 బడ్జెట్లో 14,628.91 కోట్లు కేటాయిస్తే 2026-27 బడ్జెట్లో 14,861 కోట్లు కేటాయించారు.2023 డిసెంబర్లో ప్రభుత్వం నిర్వహించిన ప్రజాపాలనలో చేయూత పెన్షన్స్ కోసం 24.85 లక్షల మంది దరఖాస్తులు చేసుకుంటే బడ్జెట్లో 232.09 కోట్లు అదనంగా కేటాయించిన ప్రభుత్వం అర్హులైన 2 లక్షల మందికి కొత్తగా పెన్షన్స్ మంజూరు చేస్తామని ప్రకటించడం అంటే చేయూత లబ్ధిదారులను మోసం చేయడమే అవుతుందని అన్నారు. వికలాంగులకు సహాయ పరికరాలను పంపిణీ చేయాలని, స్వయం ఉపాధి రుణాల కోసం దరఖాస్తు చేసిన వారికి రుణాలు వెంటనే మం జూ రు చేయాలని తదితర సమస్యల పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఉన్న వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఏప్రిల్ 13న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాకు జిల్లాలోని వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్.పి.ఆర్.డి. దుబ్బాక డివిజన్ కార్యదర్శి వజ్జల రాజేశ్వర్, దుబ్బాక మండల అధ్యక్షులు ఎండి. షాదుల్, కార్యదర్శి లక్ష్మినర్సయ్య, వికలాంగులు లక్ష్మణ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా భద్రత బలోపేతానికే 'సురక్ష నేత్ర'

### సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి



బెజ్జంకి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): ప్రజా భద్రత బలోపేతానికే 'సురక్ష నేత్ర కార్యక్రమం' అని సిద్దిపేట ఏసీపీ రవీందర్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ కమిషనర్ రష్మీ పెరుమాళ్ మార్గదర్శకాలతో స్థానిక ఎస్ఐ బోయిని సౌజన్య ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని సత్యార్జున ఫంక్షన్ హాల్ లో 'సురక్ష నేత్ర కార్యక్రమం' పై అవగాహన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఏసీపీ రవీందర్ రెడ్డి, సిద్దిపేట రూరల్ సీఐ శ్రీను హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, నేరాలను ఛేదించడంలో, నిరూపించడంలో, ఆధారాలను సేకరించడంలో సీసీ కెమెరాలు ముఖ్యపాత్ర వహిస్తాయని తెలిపారు. సీసీ కెమెరాల ఏర్పాటుతో నేరాలను అరికట్టవచ్చన్నారు. ప్రజల భద్రత దృష్ట్యా దొంగతనాలు, వివాదాలు, అనుమానాస్పద కదలికలను సులభంగా గుర్తించుటకు, గ్రామ ప్రవేశ మార్గాలలో, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడమే కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యమని, ఇందుకు ప్రజలు, ప్రజా ప్రజాప్రతినిధులు భాగస్వామ్యం తప్పనిసరని సూచించారు. మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు, స్థానిక నాయకులు తమపూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, పలు గ్రామాల సర్పంచ్లు, ఉప సర్పంచ్లు, వార్డు సభ్యులు, విశ్రాంత ఉద్యోగులు, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## రైతులకు తక్షణ న్యాయం చేయాలి

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 11 , (ప్రజాజ్యోతి): రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విమర్శించారు. సిద్దిపేట వ్యవసాయ మార్కెట్ యార్డును మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా పొద్దుతిరుగుడు, మొక్కజొన్న ధాన్యాన్ని నాలుగు రోజులుగా కొనుగోలు చేయకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రైతులు ఆయన దృష్టికి తీసుకువచ్చారు. తమ ఆవేదనను వెల్లడించిన రైతులతో మాట్లాడిన హరీష్ రావు వెంటనే అధికారులతో ఫోన్లో మాట్లాడి ఆగ్రహం వ్యక్తం చేశారు. సమస్యను ఆలస్యం చేయకుండా తక్షణమే పరిష్కరించాలని ఆదేశించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. రైతుల పట్ల ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని, పంట కొనుగోళ్లలో నిర్లక్ష్యం వహిస్తోందని అన్నారు. నారాయణపేట, ఆదిలాబాద్, నిజామాబాద్ ప్రాంతాల్లో జొన్న కొనుగోలు కేంద్రాలు ప్రారంభించకపోవడం వల్ల రైతులు నష్టపోతున్నారని పేర్కొన్నారు. వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు.మార్కెట్ యార్డును అధికారులు తరచూ సందర్శించి పరిస్థితులను పర్యవేక్షించాలని సూచించారు. అనేక ప్రాంతాల్లో కొనుగోలు కేంద్రాలు ప్రారంభం కాకపోవడంతో రైతులు తక్కువ ధరలకు పంటలను అమ్ముకుంటూ నష్టపోతున్నారని తెలిపారు.పంట మార్పిడి చేయాలని ప్రభుత్వం సూచిస్తోందని, కానీ ఆ పంటలను కొనుగోలు చేసే పరిస్థితి లేకపోవడం రైతులకు మరింత భారంగా మారిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టే విధంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.ఇటీవల పలు జిల్లాల్లో వడగళ్ల వర్షాల వల్ల పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కోరారు. రైతులకు సమయానికి రైతుబంధు ఇవ్వాలని కూడా డిమాండ్ చేశారు.మహాత్మ జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీలను మోసం చేశారని, బీసీ విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. గతంలో కేసీఆర్ అన్ని కుల వృత్తులను ప్రోత్సహించారని, ప్రస్తుత ప్రభుత్వం బీసీలను నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపించారు.

## మంత్రి తుమ్మల వ్యాఖ్యలు సరికాదు

### మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు



మిరుదొడ్డి, ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి ) : మంత్రి హోదాలో ఉన్న తుమ్మల నాగేశ్వరరావు మాజీ మంత్రి హరీష్ రావును విమర్శించడం సరికాదని మిరుదొడ్డి మాజీ వైస్ ఎంపీపీ పోలీస్ రాజులు అన్నారు. శనివారం మిరుదొడ్డి మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడిన ఆయన, రైతులకు రుణమాఫీ చేశామని ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని, అయితే ఇంకా రుణమాఫీ అందని రైతుల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ పూర్తి స్థాయిలో అమలు కాలేదని, అనేక మంది రైతులు ఇంకా బ్యాంకుల చుట్టూ తిరుగుతూ ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిజంగా ప్రభుత్వం రైతుల పట్ల చిత్తశుద్ధి చూపిస్తే, రుణమాఫీ కాని రైతులకు మరో అవకాశం కల్పించి దరఖాస్తులు స్వీకరించాలని కోరారు. ప్రభుత్వం ఒకసారి అవకాశం ఇస్తే, రుణమాఫీ అందని రైతుల దరఖాస్తులను సేకరించి అధికారులకు అందజేస్తామని పేర్కొన్నారు. రైతుల సమస్యలపై మాట్లాడుతున్న మాజీ మంత్రి హరీష్ రావుపై విమర్శలు చేయడం మానుకోవాలని సూచించారు. రైతుల ప్రయోజనాల కోసం ఎవరు మాట్లాడినా వారి మాటలను పరిగణనలోకి తీసుకోవాలని, ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను పరిష్కరించడంలో ఆలస్యం చేయకుండా వెంటనే చర్యలు చేపట్టాలని విజ్ఞప్తి చేశారు.

## ట్రాన్స్ఫార్మర్ అర్తులకు వాటర్ పోస్తున్న సిబ్బంది

### ప్రమాదాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త



దౌల్తాబాద్, ఏప్రిల్ 11: (ప్రజా జ్యోతి) ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త తీసుకొని ట్రాన్స్ఫార్మర్ అర్తులకు వాటర్ పడుతున్న సిబ్బంది. శనివారం మండల పరిధిలోని మహమ్మద్ షాపూర్ గ్రామంలో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు గ్రామ సర్పంచ్ గంధం ముత్యాలు చొరవతో ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టారు. విద్యుత్ హర్తుల వద్ద వేడి ప్రభావం తగ్గించేందుకు గ్రామ సిబ్బందితో కలిసి నీరు పోయిస్తున్నారు. ఇటీవల పెరిగిన ఎండల కారణంగా ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్న నేపథ్యంలో అగ్ని ప్రమాదాల ప్రమాదం పెరిగింది. ఈ పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని గ్రామ సపాయిలు ట్రాన్స్ఫార్మర్ పరిసర ప్రాంతాలను శుభ్రపరచి, నిరంతరం నీరు పోస్తూ చల్లబరుస్తున్నారు. ఈ చర్యల వల్ల ప్రమాదాలను కొంతవరకు నివారించవచ్చని స్థానికులు అభిప్రా యపడుతున్నారు. అయితే, తాత్కాలిక చర్యలతో పాటు విద్యుత్ శాఖ అధికారులు శాశ్వత పరిష్కారాలపై దృష్టి సారించాలని గ్రామస్థులు కోరుతున్నారు.

### లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఓఆర్ఎస్ అందజేత



కొండపాక ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామ ఉన్నత పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఓఆర్ఎస్ గ్లూకోస్ ప్యాకెట్లు , ఫ్రూట్ జ్యూస్ బాటిల్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి , గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేష్ మాట్లాడుతూ వేసవి దృష్ట్యా విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారు గ్లూకోస్ ప్యాకెట్స్ అందజేయడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలోఅమ్మ ఆదర్శ కమిటీ మెంబర్ నవనీత ,ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు ప్రసన్నమణి ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి



### తొగుట మండల బీసీ జేఏసి అధ్యక్షుడు పాత్కుల వెంకటేశం

తొగుట, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలని తొగుట మండల బీసీ జేఏసి అధ్యక్షుడు పాత్కుల వెంకటేశం సూచించారు. శనివారం తొగుట మండల కేంద్రంలో మండల బీసీ నాయకులతో కలిసి మహత్మ జ్యోతిరావు పూలే 200 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మహత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రమైన తొగుటలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిసి జేఏసీ మండల అధ్యక్షుడు వెంకటేశం ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని పిలుపునిచ్చారు. బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన కృషి ఎనలేనిదని కొనియాడారు. జ్యోతిబాపూలే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వంటి మహనీయుల కృషి ఫలితంగానే నేడు బడుగు బలహీన వర్గాల ప్రజలు విద్యను అభ్యసించినట్లు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పిట్ల సత్తయ్య, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ఊళ్లేంగల సాయి ముదిరాజ్, జర్నలిస్ట్ జూపల్లి నర్సింలు, కుమార్, మాజీ సర్పంచు తోయేటి ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ కంకణాల, నర్సింలు, ఉదారి రమేష్, చందా స్వామి పంది రాజు, బండారి రమేష్, ఉప సర్పంచ్ శ్రీకాంత్, రాజు, రమేష్, నరేందర్ గౌడ్, రమేష్ గౌడ్, సత్తయ్య, వినోద్, నర్సింలు, భానుచంధర్,ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో సి.సి.టి.వి కెమెరాల ఏర్పాటు చేయాలి

### అడిషనల్ డిసిపి ( ఎఆర్) సుభాష్ చంద్రబోస్



నంగునూర్,ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సురక్షనేత్ర కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాలు ఏర్పాటు అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్ అన్నారు శనివారం నాడు రాజగోపాల్పేట్ పోలీస్ స్టేషన్ ఆవరణలో నంగునూరు మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు మరియు ఉప సర్పంచులతో సి.సి.టి.వి అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ డిసిపి (ఏఆర్) సుభాష్ చంద్రబోస్ హాజరై ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.సిద్దిపేట పోలీస్ కమిషనర్ రశ్మీ పెరుమాళ్,ఐపీఎస్ చేపట్టిన 'సిద్దిపేట సురక్ష నేత్ర' కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలన్నారు గ్రామాలలోని ప్రధాన కూడళ్లు, ముఖ్యంగా గ్రామ ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలలో తప్పనిసరిగా సి.సి.టి.వి కెమెరాలను ఏర్పాటు చేయాలని సూచించారు. సి.సి.టి.వి కెమెరాలు ఉండటం వల్ల నేరాలు తగ్గుతాయని, ఒకవేళ ఏదైనా అవాంఛనీయ సంఘటన జరిగితే నేరస్తులను త్వరగా పట్టుకోవడానికి ఈ కెమెరాలు 'మూడవ కన్ను'లా పనిచేస్తాయన్నారు, శాంతి భద్రతల పరిరక్షణలో పోలీసులకు ప్రజలు, ప్రజా ప్రతినిధులు సహకరించాలని, గ్రామ రక్షణ కోసం సి.సి.టి.వి కెమెరాల ఏర్పాటుకు సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిద్దిపేట ఏసిపి రవీందర్ ,సిద్దిపేట రూరల్ సిఐ శ్రీను ,రిజర్వ్ ఇన్స్పెక్టర్ తిరుపతి , రాజగోపాల్పేట్ ఎస్సై వివేక్ , నంగునూరు మండల సర్పంచులు, ఉప సర్పంచులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చు




## దుబ్బాక సిఐ రాజేష్

మిరుదొడ్డి,ఏప్రిల్ 11, (ప్రజా జ్యోతి ): గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని దుబ్బాక సీఐ రాజేష్ అన్నారు. శనివారం అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ పరిధిలోని సర్పంచులు, ఉప సర్పంచులు, వివిధ రాజకీయ పార్టీ నాయకులు, మండల పెద్దమనుషులతో సీసీ కెమెరాలపై పోలీస్ స్టేషన్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామాల్లో భద్రతా పరిరక్షణలో సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై వివరించారు.సిద్దిపేట సీపీ రష్మీ పెరుమాళ్ ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సురక్ష నేత్ర కార్యక్రమంలో భాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ గ్రామాల్లో నేరాల నియంత్రణకు, అనుమానాస్పద ఘటనలను గుర్తించడానికి సీసీ కెమెరాలు ఎంతో ఉప యోగపడతాయని తెలిపారు. కార్యక్రమానికి హాజరైన మండలంలోని సర్పం చులు స్పందిస్తూ తమ గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం కృషి చేస్తామని తెలిపారు. భద్రతా చర్యలలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాల ని అధికారులు సూచించారు.ఈ సందర్భంగా సీఐ రాజేష్ మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడం ద్వారా చోరీలు, వివాదాలు,



అనుమానాస్పద కదలికలను సులభంగా గుర్తించి వెంటనే చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. ప్రజల భద్రత కోసం గ్రామ ప్రవేశ ద్వారాలు, ప్రధాన కూడళ్ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భూంపల్లి ఎస్ఐ హరీష్, పోలీస్ స్టేషన్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి మహాత్మా జ్యోతిరావు పూలే

## డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్




గజ్వేల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):అట్టడుగు వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడిన సంఘసంస్కర్త, కుల వివక్షపై పోరాడిన యోధుడ, వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి బాపూలే అని డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, సామాజిక తత్వవేత్త, మహిళా విద్యాభివృద్ధికి మార్గదర్శి, నిత్యస్ఫూర్తి ప్రదాత మహాత్మా జ్యోతిబా పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని స్మరించుకుంటూ గజ్వేల్ లో శని వారం నాడు సామాజిక పరివర్తన ప్రచారోద్యమంలో బాగంగా డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్ మహత్మ జ్యోతిరావు పూలే జయంతి కార్యక్రమం ఘన నివాలి అర్పించారు.ఈ సందర్భంగా పి శంకర్ మాట్లాడుతూ సంఘసంస్కర్త, కుల వివక్షపై పోరాడిన యోధుడ, వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతి పూలే.వందల ఏళ్ల క్రితమే అనగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తెచ్చి, వారి అభ్యున్నతి కోసం గొప్ప సామాజిక ఉద్యమాన్ని నిర్మించిన మహనీయుడు జ్యోతిరావు పూలేగారన్నారు.సమాజంలో వేళ్లూనుకున్న అసమానతలపై పోరాడి, విద్య ద్వారానే విముక్తి సాధ్యమని నమ్మిన గొప్ప సంస్కర్త పూలే.మహిళా విద్య కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, ప్రతి ఒక్కరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగలన్నారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ సమసమాజ స్థాపనకు పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి,మండల అధ్యక్షులు సింగాటం చంద్రం,మహేందర్ తాడేం కృష్ణ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ పునర్నిర్మాణం కోసం ఆర్ఎస్ఎస్ శాఖల కృషి

## హిందూ వాహిని అఖిల భారతీయ సంయోజక్ దేవేందర్ జీ

### తొగుట మండలం రాంపూర్ కోటిలింగాల దేవాలయంలో హిందూ సమ్మేళనం

తొగుట, ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): జాతీయ పునర్నిర్మాణం కోసం రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ శాఖల ద్వారా కృషి కొనసాగుతోందని హిందూ వాహిని అఖిల భారతీయ సంయోజక్ దేవేందర్ జీ తెలిపారు. సంఘ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా తొగుట మండలం రాంపూర్ లో గల కోటిలింగాల దేవాలయంలో జరిగిన హిందూ సమ్మేళనంలో ఆయన ముఖ్య వక్తగా హాజరై మాట్లాడుతూ వేల ఏళ్ల బానిసత్వం కారణంగా ఆత్మవిశ్మృతి చెందిన






సమాజాన్ని చూసి డాక్టర్ కేశవరావు బలిరాం హెడ్గేవార్1925లో సంఘాన్ని స్థాపించారని పేర్కొన్నారు. శాఖలు వ్యక్తి నిర్మాణానికి కేంద్రాలుగా పనిచేస్తూ సమాజాన్ని సంఘటితం చేస్తున్నాయని అన్నారు. ప్రస్తుతం 140 దేశాల్లో వివిధ రంగాల్లో సేవా కార్యక్రమాలు విస్తరించాయని తెలిపారు. ప్రతి స్వయంసేవకుడు సమాజ కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతాడని చెప్పారు. పంచ పరివర్తన అంశాలైన సామాజిక సమరసత, పర్యావరణ పరిరక్షణ, స్వదేశీ భావన, పౌర విధులు, కుటుంబ ప్రబోధన్ పాటించాలని సూచిం చారు. కార్యక్రమంలో సర్వేశ్వరాంబిక శివయోగి స్వామి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో పాగాల యాదవరెడ్డి, సిద్ది నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# లక్ష్మీపూర్ లో సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం

బెజ్జంకి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ సహకారంతో, మండలంలోని లక్ష్మీపూర్ గ్రామంలో 5లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను శనివారం రోజు ప్రారంభించినట్లు గ్రామసర్పంచ్ ముక్కీస కవితరత్నాకర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా హాజరైన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మాజీ ఎంపీపీ ఒగ్గు దామోదర్ మాట్లాడుతూ, గ్రామాలలో మౌళిక వసతుల కల్పన పై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, ప్రజల అవసరాలను గురించి అభివృద్ధి పనులను వేగవంతం చేస్తున్నామని, ఇట్టి సీసీ రోడ్డు నిర్మాణం వల్ల ప్రజల రాకపోకలకు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు గూడెల్లి శ్రీకాంత్, నాయకులు బైర సంతోష్, గ్రామ ఉపసర్పంచ్ గంగాధర హరీష్, వార్డు సభ్యులు పాకాల శ్రీనివాస్ రెడ్డి, అనుమాస సంధ్య శ్రీనివాస్ రెడ్డి, కూతురి అనసూర్య రాంరెడ్డి, బోనగిరి తిరుమల గ్రామశాఖ అధ్యక్షులు రెడ్డి రామకృష్ణరెడ్డి, చిలువేరు రాజిరెడ్డి, పల్లె రాజురెడ్డి, లక్ష్మారెడ్డి, ముక్కెర కనకయ్య, కొమ్ముల రవి, నాయకులు, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు

## ఇంటి వద్దనే పురుడు పోసిన 108 సిబ్బంది తల్లి, బిడ్డ క్షేమం



దౌల్తాబాద్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): దౌల్తాబాద్ మండలం ఉప్పర్ పల్లి గ్రామానికి చెందిన గుడిదిమల్ల నవనీతకు పురిటినొప్పులు రావడంతో శనివారం 108 అంబులెన్స్ కు ఫోన్ చేయగా తక్షణమే స్పందించిన మిరుదొడ్డి 108 సిబ్బంది గ్రామానికి చేరుకున్నారు. గర్భిణీకి పురిటి నొప్పులు అధికం కావడంతో 108 సిబ్బంది ఈ. ఎం.టి. నవీన్, పైలట్ ఎల్లయ్య ఇంటివద్దనే మహిళకు సుఖ ప్రసవం చేయగా మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే తల్లీ కూతుర్లను వెంటనే గజ్వెల్ లోని మాతా శిశు సంక్షేమ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, ప్రస్తుతం ఇద్దరి ఆరోగ్యం క్షేమంగా ఉందని తెలిపారు. తల్లిదండ్రులు నవనీత నాగరాజు, కుటుంబీకులు 108 సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు. ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు అత్యవసర సమయాల్లో 108 అంబులెన్స్ సేవలను ఉపయోగించుకోవాలని ఉమ్మడి జిల్లా ప్రోగ్రామ్ మేనేజర్ సంపత్, జిల్లా ఎగ్జిక్యూటివ్ తిరుపతిలు కోరారు.



# విద్య ప్రదాత మహాత్మ జ్యోతిరావు పూలే



## గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్

గజ్వేల్ ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి):మహనీయుల జయంతోత్సవాల భాగం గా మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా గజ్వేల్ అంబేద్కర్ భవన్ లో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ గంగిశెట్టి చందన రవీందర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు వారు మాట్లాడుతూ మొట్టమొదటిగా బాలికలకు విద్య నేర్పిన గురువుగా తన భార్య అగు సావిత్రి బాయి పులే కి చదువు నేర్పి వెనుకబడిన వర్గాలన్నిటికీ చదివే ముఖ్యమని విద్యా అందించిన గొప్ప సంఘ సంస్కర్త,ప్రపంచ దిక్సూచి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి బాబాసాహెబ్ అంబేద్కర్ కూడా మహాత్మ జ్యోతిరావు పూలే ని గురువుగా భావించారు.మహాత్మ జ్యోతిరావు పూలే బాటలో అందరం పయనిద్దాం అని తెలిపారు.కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం కాంప్లెక్స్ అధ్యక్షులు ఆటుకూరి రాములు,ప్రధాన కార్యదర్శి మస్కూరీ కిష్టయ్య, కార్యదర్శి పంబాల సత్యనారాయణ,జయంతోత్సవాల చైర్మన్ తుమ్మ శ్రీనివాస్,వైస్ చైర్మన్ మైస రాములు, జయంతోత్సవాల సమన్వయ కమిటీ సభ్యులు చిప్పల యాదగిరి,మచపురం బాల నర్సయ్య ,మైస స్వామి, నిరుడు స్వామి , బైరము శివకుమార్, ఏలేశ్వరం మహేష్, మన్నె కృపానందం, నర్సింగరావు, గలేంక శ్రీనివాస్, నిరుడు తిరుపతి, మైసా విజయ్,రాజు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఒకే సంస్థలో రెండు సర్వీసులు వద్దు



గజ్వేల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):ఆర్టిజన్ కార్మికులుఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పేరుతో ఆర్టిజన్ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించు కుంటున్నారని విద్యుత్ జేఏసీ జిల్లా సీనియర్ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి అన్నారు. ఆర్టిజన్ కార్మికులకు ఏపీఎస్ఇబి సర్వీసులు అమలు చేయాలివిద్యుత్ జేఏసీ జిల్లా సీనియర్ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి కోరారు.విద్యుత్ శాఖ ఆర్టిజన్ కార్మికులు చేపట్టిన సమ్మె గజ్వేల్ డివిజన్ లో 4 వ రోజుకు కొనసాగింది.సమ్మెలో భాగంగా విద్యుత్ జేఏసీ సీనియర్ నాయకులు మరాఠీ కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిపైమండిపడ్డారు. నాలుగు రోజుల నుండి గజ్వేల్ డివిజన్లో ఆర్టిజన్ కార్మికులు, విధులు బహిష్కరించి రోడ్డుపై కూర్చున్నా 400 కేవీ, 33/11 కేవీ సబ్ స్టేషన్లు, ఫీల్డ్ బ్రేక్డౌన్లు చూసేది మేమే.అయినా మాకు ఉద్యోగ భద్రత లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేముందు ఆర్టిజన్ కార్మికులందరినీ సంస్థలో విలీనం చేసి రెగ్యులర్ చేస్తామని మాట ఇచ్చింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఏళ్ల తరబడి కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ పేరుతో ఆర్టిజన్ కార్మికులతో వెట్టిచాకిరీ చేయించుకుంటున్నారు. లైన్మెన్ పని నుండి మీటర్ రీడింగ్ వరకు అన్నీ మేమే చేస్తున్నాం, జీతం మాత్రం దినసరి కూలీ కంటే తక్కువ ఉందన్నారు.గత ప్రభుత్వ నిర్లక్ష్యం బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లు మమ్మల్ని మోసం చేసిందన్నారు.రెగ్యులరైజ్ ఫైల్ను పక్కన పడేసింది.

ఈ ప్రభుత్వమైనా మాకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి చర్చలకు పిలవాలన్నారు.ఆర్టిజన్ కార్మికు లందరినీ సంస్థలో కన్వర్షన్ చేస్తూ జీవో విడుదల చేయాలి. లేనిపక్షంలో సమ్మెను రాష్ట్రవ్యాప్తంగా ఉధృతం చేస్తాం.విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగితే ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మర్కుక్, జగదేవపూర్,గజ్వేల్, వర్గల్, దౌల్తాబాద్, కొండపాక,కుకునూరుపల్లి, సెక్షన్ల ఆర్టిజన్ కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొని 'కన్వర్షన్ కావాలి – రెగ్యులర్ చేయాలి' అంటూ నినాదాలు చేశారు. 4 రోజులుగా రోడ్డున పడ్డాం.హామీ నిలబెట్టుకోకపోతే సమ్మె ఉధృతం తప్పదు మరాటి కృష్ణమూర్తి, జేఏసీ సీనియర్ నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు రవి,బిక్షపతి, దాసు, వెంకట స్వామి, అక్బర్, ఖరార్, తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మా జ్యోతిరావు పూలె సేవలు మరువలేనివి

దౌల్తాబాద్, ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): వెనుకబడిన సామాజిక వర్గాల అభ్యున్నతి కోసం మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన సేవలు మరువలేనివి ప్రిన్సిపల్ స్వప్న, సూరంపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల లింగరాజు పల్లి , సూరంపల్లి ప్రాథమిక పాఠశాల తోపాటు వివిధ పాఠశాలలలో  మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి సమాజంలో అన్ని వర్గాల సమానత్వానికి మహిళా విద్య కోసం పోరాటం చేసిన యోధుడు సామాజిక సంస్కర్త జ్యోతిరావు పూలే అన్నారు. సమాజంలో





ఉన్నటువంటి బడుగు బలహీన వర్గాల కోసం మహిళల విద్యాభ్యాసం కోసం దేశంలోనే మొట్టమొదటి మహిళా పాఠశాలలను స్థాపించిన గొప్ప వ్యక్తి పూలే అన్నారు. ఇలాంటి మహనీయుల జీవిత చరిత్రను ఆదర్శంగా తీసుకొని సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని జయంతి వేడుకలను నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల ఉపాధ్యాయుల బృందం తోపాటు సూరంపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు భాను ప్రసాద్, కరుణ, సిఆర్పి రాజు, ప్రీ ప్రైమరీ ఉపాధ్యాయులు రేఖ రేణుక పాల్గొన్నారు.





## చేర్యాలలో ఘనంగా జ్యోతిబాపూలే జయంతి వేడుకలు



చేర్యాల ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): చేర్యాల నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం అంగడి బజారులో మహాత్మ జ్యోతిబాపూలే జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు పాల్గొని మాట్లాడుతూ.. సామాజిక సమానత్వం కోసం దేశ చరిత్రలో మొట్టమొదట ప్రజలు నీరాజనాలు అందుకున్న మహోన్నతమైన వ్యక్తి జ్యోతిబాపూలే అని కొనియాడారు. బీసీ,ఎస్సీ,ఎస్టీ అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం అంటరానితనానికి విముక్తి కల్పించి పీడిత వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్యనే ప్రధానమని ఎంతో మందిని చైతన్యం చేసి తీర్చిదిద్దారని అన్నారు. బాల్య వివాహాలు అరికట్టడం కోసం సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పునరుద్ధరణ కమిటీ నాయకులు పుర్మ ఆగంరెడ్డి, ఆడెపు చంద్రయ్య, అందె అశోక్, అందె బీరయ్య, అందె నాని బాబు, బుట్టి భిక్షపతి, సుద్దాల లక్ష్మణ్,గద్దల మహేందర్, ఈరి భూమయ్య, నంగి కనకయ్య, పచ్చిమడ్ల వెంకటయ్య, మల్లిగారి నర్సింహులు, కర్రోళ్ల నవాజీవన్, తదితరులు పాల్గొన్నారు.

# మృతిరాలి కుటుంబానికి జై భీమ్ యూత్ అండ

### 50 కేజీల సన్నబియ్యం, ఆర్థిక సహాయం

గజ్వేల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి):మృతిరాలి కుటుంబానికి జై భీమ్ యూత్ అండగా నిలిచింది .జగదేవపూర్ మండల పరిధిలోని దౌలాపూర్ గ్రామా నికి చెందిన ముక్కెర పోచమ్మ మృతి చెందిన విష యం విధితమే.మృతిరాలి కుటుంబాన్ని పరమశించి ,మనోధైర్యాన్ని కోల్పోవద్దన్నారు. భాధితకుటుంబానికి 50 కేజీల సన్న బియ్యం కుటుంబ సభ్యులకు అందజేయడం జరిగింది.జై భీమ్ యూత్ అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆకారం మహేందర్, ముక్కెర సంజ య్ ముక్కెర మాట్లాడుతూ దౌలాపూర్ గ్రామ నిరుపేద కుటుంబాలకు ఎల్లపుడూ జై భీమ్ యూత్ అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమం లో ముక్కెర సురేష్, ఆకారం వంశీ, మల్లేష్,బాబు, నరేష్ ,తిరుమలపురం తిరుపతి ,ముక్కెర అశోక్,ఐలపూరం నర్సింగరావు మరియు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## కొంగరి నారాయణ సేవలు చిరస్మరణీయం

### సీపీఎం నేత మల్లారెడ్డి

చేర్యాల ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి):చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలో శనివారం 'కామ్రేడ్ కొంగరి నారాయణ స్మారక విజ్ఞాన సేవా సంఘం' ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు కొంగరి నారాయణ జీవితాంతం పేదల విముక్తి కోసం, భూమి కోసం పోరాడారని కొనియాడారు. ఆయన స్మారకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని, గ్రామస్తులందరూ ఈ సంఘానికి చేయూతనివ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు మాజీ సర్పంచ్లు, సీపీఎం నాయకులు మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

# చిన్న తిమ్మాపూర్ రైతులకు ప్లాట్లు వెంటనే ఇవ్వాలి

### సిపిఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సందబోయిన ఎల్లయ్య



గజ్వేల్ ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): ములుగు మండలం చిన్న తిమ్మాపూర్ గ్రామ పరిదిలో మార్కెట్ అవసరాల కోసం భూమిని తీసుకున్న రైతులకు ప్లాట్లు వెంటనే రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని సిపిఎం పార్టీ సిద్దిపేట జిల్లా కార్యదర్శి సభ్యులు సందబోయిన ఎల్లయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాల క్రితం చిన్న తిమ్మాపూర్ గ్రామ పరిధిలో రాజీవ్ రహదారిని అనుకోని 65 మంది రైతుల నుండి సర్వే నంబర్ 72 లో 50 ఎకరాల భూమిని సేకరించడం జరిగిందని వారికి సంబంధించిన డబ్బులు ఇచ్చిన,రైతులకు ఇచ్చిన హామీ ప్రకారం 250 గజాల ప్లాట్లను లేవుట్ చేసి ఇవ్వలేదని దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారని అన్నారు శనివారం రోజున ప్రభుత్వం అక్రమంగా పోలీసులతో నిర్బంధించి సేకరించిన స్థలంను చదును చేయడం జరిగిందని అన్నారు మార్కెట్కు అవసరాల కోసం భూమిని చదును చేస్తున్న అధికారులు రైతులకు ఇవ్వాల్సిన ప్లాట్ల గురించి ఎందుకు ఆలోచించడం లేదని అన్నారు వెంటనే ప్లాట్లు చేసి రైతుల పేరున రిజిస్ట్రేషన్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు.లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులకు మద్దతుగా ఆందోళన చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు.

# సిపిఎం ఆధ్వర్యంలో చలివేంద్రం

### ప్రారంభించిన మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్



దుబ్బాక ప్రతినిధి , ఏప్రిల్ 11(ప్రజా జ్యోతి): వేసవి కాలం దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు దోహదపడతాయని దుబ్బాక మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్ అన్నారు. దుబ్బాక పట్టణ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం దుబ్బాక పట్టణ కమిటీ ఆధ్వర్యంలో దుబ్బాక బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీరామ్ సంగీత రవీందర్ ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ చలివేంద్రం ప్రారంభించడం సంతోషకరమని, ప్రజలకు ఎండల తీవ్రతతో దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రం నిర్వహిస్తున్న సిపిఎం పార్టీ బృందానికి ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు. ఈ చలివేంద్రాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు తమ ఆరోగ్యాలు రక్షించుకోవాలని ప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.భాస్కర్, 16వ వార్డు మున్సిపల్ కౌన్సిలర్ దేవుని రాజు ,17 వ వార్డు కౌన్సిలర్ ఎండి చాంద్ మియా, సిపిఎం పార్టీ దుబ్బాక పట్టణ కార్యదర్శి కొంపల్లి భాస్కర్,మండల కమిటీ సభ్యులు ఎండి సాజిద్, కార్యకర్తలు శ్రీనివాస్, మాడవైన నాగరాజు, లక్ష్మీనర్సయ్య, కృష్ణారి,ఎల్లారం రవికుమార్, దిలీప్, పరిశరాములు,రమేష్,శేఖర్,షాదుల్లా, లక్ష్మణ్,తదితరులు పాల్గొన్నారు.




# సివిల్స్ సాధనకు చక్కటి కరదీపిక

# నా గమ్యం ఐఏఎస్ పుస్తకం




### మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావు

బెజ్జంకి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): సివిల్ సర్వీసులు సాధించడానికి విద్యార్థులకు, యువతకు 'నా గమ్యం ఐఏఎస్' పుస్తకం చాలా ఉపయోగకరంగా ఉందని మాజీ మంత్రి సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు అన్నారు. సిద్దిపేటలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో 'నా గమ్యం ఐఏఎస్' పుస్తకాన్ని శనివారం రోజు ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పుస్తక ప్రాధాన్యత పై ఆయన మాట్లాడుతూ, పుస్తకం టైటిల్ లోనే సముచితమైన అర్థముందని ఐఏఎస్ ప్రిపేర్ కావాలనుకునే విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. దీనిని చదివి అనుసరించినట్లయితే, గమ్యాన్ని చేరుటకు, సివిల్ సర్వీసులు సాధించుటకు చక్కటి కరదీపికలా ఉందన్నారు. రచయిత ప్రతి అంశాన్ని తన అనుభవాలతో విశదీకరిస్తూ, సాధారణ మేధోసామర్థ్యం గల, గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం సివిల్స్ కు సన్నద్ధమయ్యేలా పుస్తకాన్ని రచించారని ప్రశంసించారు. ఉభయ తెలుగు రాష్ట్రాలలో పుస్తకానికి, మంచిపేరు లభించాలని, ఎందరో విద్యార్థులకు చక్కని దిక్సూచిలా ఉపయోగపడుతుందని పేర్కొన్నారు. సివిల్స్ ఆశావాహులకు రానున్న రోజుల్లో సిద్దిపేట కేంద్రంగా ఉండేలా అకాడమీ ఏర్పాటుకు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు జిల్లా అధ్యక్షులు మేడ శ్రీధర్, ప్రధాన కార్యదర్శి పట్నం భూపాల్, ఆర్థిక కార్యదర్శి రామంచ రవీందర్, జిల్లా అసోసియేషన్ అధ్యక్షులు వడ్లకొండ శ్రీనివాస్, బెజ్జంకి మండల అధ్యక్షులు పుస్తక రచయిత నారోజు శంకరాచారి, ఎస్టీయు ప్రధాన కార్యదర్శి యాలాల రాజమల్లు, కె సతీష్, మెట్ల తిరుమలేష్, వివిధ మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

# జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

బెజ్జంకి ఏప్రిల్ 11(ప్రజాజ్యోతి): అట్టడుగు వర్గాల ప్రజల కోసం నిరంతరం పోరాడిన సంఘసంస్కర్త, కుల వివక్షపై పోరాడిన యోధుడు, వెనకబడిన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిబా పూలే అని, బెజ్జంకి మండల కేంద్రంలో నిర్వహించిన మహాత్మా జ్యోతి భా పూలే ఉత్సవ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. మహాత్మా జ్యోతిబా పూలే 199వ జయంతి సందర్భంగా, ఆ మహనీయుని స్మరించుకుంటూ, శనివారం రోజున మండల కేంద్రంలోని జ్యోతి రావు పూలే, సావిత్రి భాయి పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా హాజరైన పలువురు వక్తలు మాట్లాడుతూ, వందల ఏళ్ల క్రితమే అణగారిన వర్గాల సమస్యలను వెలుగులోకి తెచ్చి, వారి అభ్యున్నతి కోసం గొప్ప సామాజిక ఉద్యమాన్ని నిర్మించిన మహనీయుడు జ్యోతిరావు పూలేనని అన్నారు. సమాజంలోని అసమానతలపై పోరాడి, విద్య ద్వారానే విముక్తి సాధ్యమని నమ్మిన గొప్ప సంస్కర్త పూలే అని, మహిళా విద్య కోసం, అట్టడుగు వర్గాల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి చిరస్మరణీయమన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా, ప్రభుత్వం సామాజిక న్యాయాన్ని పాటిస్తూ, ప్రతి ఒక్కరికీ విద్య, ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ముందుకు సాగలన్నారు. ఆ మహనీయుని అడుగుజాడల్లో నడుస్తూ సమసమాజ స్థాపనకు పునరంకితం అవుదామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొల్లం శ్రీధర్, ఎస్ఐ బోయిని సౌజన్య, బీఆర్ఎస్ మండలాధ్యక్షులు పాకాల మహిపాల్ రెడ్డి, సీపీఐ మండల కార్యదర్శి బోనగిరి రూపేష్, సీపీఎం మండల కార్యదర్శి తిప్పారపు శ్రీనివాస్, ఉపసర్పంచ్ దూమాల మహేష్, వార్డు సభ్యులు, తిప్పారపు మహేష్, లింగాల శ్రీనివాస్, ఎలిగే సతీష్, లోనే నర్సింగరావు, బోనగిరి సిందూజ, ఉత్సవ కమిటీ సభ్యులు మచ్చ శేఖర్, ఇస్కిల్ల ఐలయ్య, లింగాల లక్ష్మణ్, పొట్లపెల్లి లక్ష్మణ్, జనగం శంకర్, లింగాల బాబు, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షులు దీటి బాలనర్సు, బోనగిరి రాజ్ కుమార్, ఎంఆర్పీఎస్ మండల అధ్యక్షులు వడ్లూరి పర్శరాములు, పట్టణ అధ్యక్షులు బోనగిరి చంద్రయ్య, నాయకులు చింతకింది పర్శరాములు, కొంపెల్లి రాజు, జెల్ల ప్రభాకర్, లింగాల సురేష్ మహారాజ్, స్వేరోస్ రాష్ట్ర కార్యదర్శి బొర్ర సురేష్ కుమార్, జిల్లా మాజీ అధ్యక్షులు ఉప్పులేటి బాబు, కొంకటి



రాములు, వంగల నరేష్, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సంగెం మధు, రెడ్డిసంఘం నాయకులు చెన్నారెడ్డి, వివిధ కుల సంఘాల, పార్టీల, ప్రజాసంఘాల నాయకులు. తదితరులు పాల్గొన్నారు.





## సర్వ జగత్ రక్షకుడు హనుమాన్

### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు



సిద్ధిపేట, ఏప్రిల్ 11 , (ప్రజాజ్యోతి): హనుమాన్ స్వామి సర్వ జగత్ రక్షకుడని, ఆయన అనుగ్రహంతో భక్తులందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఆకాంక్షించారు.హనుమాన్ మాల ధారణ ప్రారంభమైన సందర్భంగా సిద్దిపేటలోని రామరాజు రావి చెట్టు హనుమాన్ దేవాలయంలో నిర్వహించిన భిక్షా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన స్వాములతో కలిసి భిక్షా కార్యక్రమంలో పాల్గొని భక్తి భావాన్ని వ్యక్తం చేశారు.అనంతరం ఆలయంలో ఆంజనేయ స్వామిని దర్శించుకొని వెండి ఆభరణాలు సమర్పించారు.

## ప్లాట్లు కేటాయించి పనులు ప్రారంభించాలి

### వంటి వాడు మార్కెట్ యార్డ్ పనులను అడ్డుకున్న రైతులు



ములుగు,ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి)ములుగు మండల పరిధిలోని వంటిమామిడి కూరగాయల మార్కెట్ ఎదురుగా ఉన్న భూమిని మార్కెట్ యార్డ్ అధికారులు చదును చేయడానికి పనులు ప్రారంభించగా భూములు ఇచ్చిన రైతులు తమకు ప్లాట్లు కేటాయించి రిజిస్ట్రేషన్ చేసి సంబంధిత కాగితాలు అందించినాక అభివృద్ధి పనులు ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ శనివారం మధ్యాహ్నం పనులను అడ్డుకొని రాజీవ్ రహదారిపై రాస్తారోకో నిర్వహించి ఆందోళన చేపట్టారు.రెవెన్యూ మరియు మార్కెట్ కమిటీ అధికారులు రైతుల వద్ద నుండి సుమారు 82 ఎకరాల భూమిని సేకరించి ఎకరాకు 8లక్షల 50 వేల పరిహారం చొప్పున చెక్కులు అందజేశారు. పరిహారంతో పాటు భూములు కోల్పోయిన ప్రతి రైతుకు ప్లాట్లు కేటాయిస్తామని ఇచ్చినప్పటికీ ఇప్పటివరకు అమలు కాలేదని రైతులు అన్నారు.గృహ సముదాయాలకు దగ్గరలోని భూమిని 250 గజాల ప్లాటులు ఏర్పాటు చేసిపి ప్రతి రైతుకు కేటాయించాలని కోరుతున్నారు.ప్లాట్లు కేటాయించకుండానే పనులు ప్రారంభించడంతో ఆగ్రహించిన రైతులు ధర్నాకు దిగి రాస్తారోకో చేశారు.ఈ రాస్తారోకోతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలగడం వల్ల సమాచారాన్ని తెలుసుకున్న గజ్వేల్ ఏసేపి నర్సింలు,ములుగు తహసిల్దార్ రవీందర్ రెడ్డి,ఎస్సై రఘుపతి లు కలిసి రాస్తారోకో నిర్వహిస్తున్న రైతుల వద్దకు వెళ్లి చర్చించి సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి వారం రోజుల్లో పరిష్కారం కోసం చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినప్పటికిని రైతుల ఆందోళన విరమించకపోవడంతో రైతులను పోలీస్ స్టేషన్కు తరలించారు.

# గొప్ప సామాజిక సంస్కర్త

# మహాత్మ జ్యోతిరావు పూలే



### మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు

సిద్దిపేట, ఏప్రిల్ 11 , (ప్రజాజ్యోతి): వెనుకబడిన కులాల అభ్యున్నతి కోసం జీవితాంతం పోరాడిన మహనీయుడు, గొప్ప సామాజిక సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిద్దిపేట పట్టణంలోని పాత బస్టాండ్ వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, సమాజంలో సమానత్వం, విద్యాభివృద్ధి, మహిళా సాధికారత కోసం పూలే చేసిన కృషి అపూర్వమని కొనియాడారు.కుల వివక్షలు, అజ్ఞానం వ్యతిరేకంగా పోరాడుతూ సమాజంలో మార్పుకు శ్రీకారం చుట్టిన మహనీయుడు పూలే అన్నారు. ముఖ్యంగా బాలికల విద్యకు నాంది పలికిన ఆయన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయన్నారు. సావిత్రిబాయి పూలేతో కలిసి విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిన విషయాన్ని గుర్తుచేశారు.నేటి యువత మహాత్మ జ్యోతిరావు పూలే ఆలోచనలు, ఆశయాలను ఆదర్శంగా తీసుకుని సమాజ అభ్యున్నతికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరూ విద్య, సమానత్వం విలువలను పాటిస్తూ సమాజంలో మంచి మార్పు తీసుకురావాలని పిలుపునిచ్చారు.



## గొప్ప మహనియుడు జ్యోతిరావు పూలే

### ఘనంగా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు

### విద్య లేకపోతే జ్ఞానం ఉందని చెప్పిన గొప్ప వ్యక్తి పూలే

### ఆయన అడుగుజాడల్లో నడుద్దాం



దుబ్బాక ప్రతినిధి, ఏప్రిల్ 11 (ప్రజా జ్యోతి): విద్యా లేకపోతే జ్ఞానం ఉండదని ప్రయాణం లేకపోతే ప్రగతి ఉండేదని గొంతెత్తి చెప్పిన మొదటి వ్యక్తి జ్యోతిరావు పూలేని బ్లూ ఇండియా పార్టీ అధికార ప్రతినిధి మధు భూంపల్లి అన్నారు. శనివారం రోజున జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాజిక విప్లవకరుడు మహాత్మ జ్యోతిరావు పూలే అని పూలే ఒక వ్యక్తి కాదు అని, గొప్ప ఆలోచన విధానం కలిగిన శక్తి అని అన్నారు. మహిళలకు అక్షరం అందని ద్రాక్షగా ఉన్న రోజుల్లో విద్య లేకపోతే జ్ఞానం ఉండాలని సూచించిన గొప్ప వ్యక్తి జ్యోతిరావు పూలే అని వారు గుర్తు చేశారు. కుల వివక్షకు వ్యతిరేకంగా మానవ హక్కుల కోసం ఆయన చేసిన పోరాటం మనందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన స్థాపించిన సత్యశోధకు సమాజ్ నేటికీ మనకు దేశం చేస్తూనే ఉందన్నారు. ఆయన ఆశ నెరవేరాలంటే మనమంతా విద్యావంతమైన సమానత్వంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే మన లక్షమన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు ఆకుల శ్రీనివాస్ , ఎల్లం , వెంకన్న , చెక్కపల్లి పద్మయ్య ,ఆకారం రాజు, కమ్మర్పల్లి శివ, రావణ్ , ఆనంద్ , ప్రభాకర్ , రాజు యువకులు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా జ్యోతిబా పూలే జయంతి వేడుకలు

సిద్ధిపేట, ఏప్రిల్ 11 , (ప్రజాజ్యోతి): సమాజంలో సమానత్వం కోసం, విద్య ప్రాధాన్యత కోసం మహాత్మ జ్యోతిబా పూలే కృషి అపారమని జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ అహ్మద్ అన్నారు . సిద్దిపేట పట్టణంలోని విపంచి కళానిలయంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో శనివారం మహాత్మ జ్యోతిబా పూలే 200వ జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ అహ్మద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మ జ్యోతిబా పూలేకు జయంతి శుభాకాంక్షలు తెలియజేశారు. సమాజంలో సమానత్వం కోసం, విద్య ప్రాధాన్యత కోసం ఆయన చేసిన కృషి అపారమని పేర్కొన్నారు. రెండు వందల సంవత్సరాల క్రితమే కుల, మత, లింగ వివక్షలకు వ్యతిరేకంగా పోరాడి సమాజంలో మార్పుకు నాంది పలికారని గుర్తుచేశారు.యువత జ్యోతిబా పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని ఆయన సాధించిన విజయాలు, ఎదుర్కొన్న కష్టాలను తెలుసుకోవాలని సూచించారు. విద్య ద్వారానే జీవితంలో పురోగతి సాధ్యమని ఆయన చూపించిన మార్గాన్ని అనుసరించాలని అన్నారు. సావిత్రిబాయి పూలేకు విద్య నేర్పి, బాలికల విద్యాభివృద్ధికి శ్రీకారం చుట్టిన విషయాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు.అనేక అడ్డంకులు, అవమానాలు ఎదురైనా దృఢ సంకల్పంతో లక్ష్యాన్ని సాధించిన జ్యోతిబా పూలే దంపతుల జీవితాలు నేటి తరానికి ప్రేరణగా నిలుస్తాయన్నారు. బీసీ వెల్ఫేర్ అధికారి సయ్యద్ రఫీతో పాటు పయ్యావుల రాములు, పోచబోయిన శ్రీహరి యాదవ్, మామిండ్ల ఐలయ్య, మురళీకృష్ణ, నవీన్ గౌడ్, ప్రశాంత్, పర్శరాములు, కోటగిరి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.